
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం : 30.0
కనిష్ఠం : 22.0

ANDHRAJYOTHY



సూర్యాపేట

5


శుక్రవారం 7 నవంబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	589.90 (311.7462)	49,104	49,104
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.90 (4.17)	5153.78	3936.22
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	174.342 (44.7433)	44,650	52,086

చికెన్ ధరలు	లైవ్ : రూ.140	డ్రెస్ : రూ.230	స్కిన్‌లెస్ : రూ.250

సుద్దముక్కపై వందేమాతరం



సుద్దముక్కపై రాసిన వందేమాతర గీతం

కోదాడ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మకళాకారుడు తమలపాకుల సైదులు వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు అయిన సందర్భంగా సుద్ద ముక్కపై వందేమాతర గీతాన్ని రాశారు. 1.5 మిల్లీమీటర్ల పొడవు, 10 మిల్లీమీటర్ల ఎత్తు గల సుద్దముక్కపై వందేమాతర గీతాన్ని రాసి అందరినీ అబ్బురపర్చారు.

ప్రయాణం.. ప్రాణసంకటం

- ప్రాణాలు తీస్తున్న అధ్వాన రోడ్లు
- నిర్లక్ష్యంతో తోడు అధికవేగం
- టార్పాలిన్లు కప్పని టిప్పర్ల యాజమానులు

- 6లో

మోసాలకు పాల్పడుతున్న

వ్యక్తి అరెస్ట్

- 6లో

అయ్యప్ప మాలధారుడిని

మందలించారని ధర్నా

- 8లో

జిల్లాలో ఇసుక బంగారమైంది. గృహనిర్మాణదారులు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక దొరక్క పలు చోట్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. ప్రధానంగా మూసీ, బిక్కేరు వాగుల్లో వరద ఉధృతి కొనసాగుతుండటంతో ఇసుకను తోడేందుకు అవకాశం లేకుండాపోయింది. ఆన్‌లైన్‌లో ఇసుక ట్రాక్టర్ ధర కేవలం రూ.4,200 మాత్రమే ఉండగా మన ఇసుక-మన వాహనం కింద బుక్ చేసుకున్న వారికి కూడా నెలల తరబడి రావడంలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో రూ.8 వేల నుంచి రూ.9వేలు వెచ్చించి ఇసుకను బ్లాక్‌లో కొంటున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట)

ఇసుకే.. బంగారం



- ట్రాక్టర్ ఇసుక ధర రూ.9వేలు
- డంపింగ్ చేసిన వారికి లాభాల పంట
- సుతారి మేస్త్రీలకు తగ్గిన పనులు
- వ్యాపారులకు తగ్గిన విక్రయాలు

జిల్లాలో కేవలం ఆత్మకూరు(ఎస్) మండలంలో మాత్రం ఇసుక రవాణా నడుస్తోంది. మక్తాకొత్తగూడెం, రామన్నగూడెం, ముక్కుడుదేవులగూడెంలో ఇసుకను తోడేస్తున్నారు. అక్కడ కూడా నీళ్లతో ఇసుక రవాణా జరుగుతోంది. ఇక ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కోసం స్థానిక తహసీల్దార్‌ను సంప్రదిస్తే ఎక్కువగా నాగారం మండలంలోని పేరబోయినగూడెం వాగుకు ఇసుక రవాణా కోసం అనుమతులు ఇచ్చారు. అక్కడ మూసీ, బిక్కేరు వాగు కలిసి ఉంటాయి. ఈ వాగులో వరద కారణంగా కొన్నిరోజుల వరకు ఇసుక తీయడం సాధ్యంకావడం లేదు. అంతేకాక వాగులోకి వెళ్లే రోడ్డు కూడా కొట్టుకు పోయింది. జిల్లాలో జాజిరెడ్డిగూడెం, తిరుమల గిరి మండలం అనంతారం, తాటిపాముల, నందాపురం గ్రామాల్లో ఇసుక ఎక్కువగా లభిస్తోంది. అదేవిధంగా సూర్యాపేట మండలం టేకుమట్ల, కాసరబాదు, రాయినిగూడెం గ్రామాల్లో ఇసుక లభిస్తుంది. అయితే ప్రతీ చోటా వర్షపు నీరు చేరడంతో వాగుల్లోకి ట్రాక్టర్లు వెళ్లడం సాధ్యపడటం లేదు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కూడా అదేపరిస్థితి ఉంది. కొద్దిపాటి ఇసుక ఉన్న కోదాడ మండలం మంగళతండాలో ఇసుకను నీళ్లతో తోడేస్తున్నారు.

తగ్గిన వ్యాపారం

ఇసుక అందుబాటులో లేకపోవడం ఇంటికి సంబంధించిన అన్ని వస్తువులపై ప్రభావం పడింది. అనేకమందికి వ్యాపారం కూడా తగ్గింది. ఇళ్ల నిర్మాణం త్వరగా అయితేనే కరెంట్, శానిటరీ, ఫ్లోరింగ్, కలర్స్ విక్రయించే వారికి డిమాండ్ ఉంటుంది. అయితే ఇసుక లభించక పనులు నిలిచిపోవడంతో వారికి వ్యాపారం తగ్గింది. జిల్లాకేంద్రానికి చెందిన సిమెంట్ వ్యాపారి గతంలో రూ.2 నుంచి రూ.3 లక్షల వరకు విక్రయాలు జరపగా, ప్రస్తుతం రూ.లక్ష వరకే వ్యాపారం సాగుతోంది. అదేవిధంగా భవన నిర్మాణ సుతారి మేస్త్రీ, కూలీలకు పని దొరకడంలేదు. గతంలో ఒక మేస్త్రీ 5 నుంచి 6 ఇల్లు నిర్మించేవారు. ప్రస్తుతం కేవలం రెండు ఇళ్లకు పరిమితమయ్యారు.

ఇసుక డంపులు చేసిన వారికి కాసుల పంట

అనేకమంది ఇసుకను డంపు చేసి విక్రయిస్తు రూ.లక్షల్లో గడిస్తున్నారు. పెద్దపెద్ద డంపులను నిల్వచేసి అధికధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో గృహనిర్మాణదారులు ఈ ఇసుకను కొనుగోలు

ఇసుక దొరక్క పనులు నిలిచాయి



ఇసుక దొరక్క పనులు నిలిచిపోయాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన కూలీలకు పనులు దొరకక వేరే పనులు చూసుకుంటున్నారు. అంతోఇంతో స్థోమత ఉన్న గృహ నిర్మాణదారులు ఒక ట్రాక్టర్ ఇసుకకు రూ. 8వేల వరకు వెచ్చించి నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో కొంత పనులు జరిగి ఉపాధి లభిస్తుంది.

వెంకటరామనర్సయ్య, సుతారీ మేస్త్రీ, సూర్యాపేట

వీబీకే ఎన్నికపై ఉత్కంఠ

- తమ వారికి ఇవ్వాలని అధికార పార్టీ నాయకుల మంత్రాంగం

మోతె, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని సిరికొండ వీబీకే ఎన్నిక ఉత్కంఠకు దారి తీసింది. అధికార పార్టీ నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయారు. గ్రామంలో పొదుపు సంఘాలకు సంబంధించిన వీబీకే(విలేజ్ బుక్ కీపర్) పొదుపు సొమ్మును వసూలు చేసి, జమ చేయకపోవడంతో కొద్ది రోజుల క్రితం విధుల నుంచి అధికారులు తొలగించారు. వీబీకే ఎంపికకు ఈ నెల 7న ఎన్నిక నిర్వహిస్తున్నట్లు మూడు రోజుల క్రితం అధికారులు ప్రకటించారు. ఎన్నికల్లో పాల్గొన్న అభ్యర్థుల వివరాలు, గుర్తులు, ఓటరులిస్టును గ్రామపంచాయతీ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో ఉంచారు. గ్రామంలో వీబీకే పోస్టు కోసం అధికార పార్టీకి చెందిన రెండు వర్గాల వారు ఎన్నికలో నిలబడ్డారు. దీంతో వీబీకే పోస్టుకు తీవ్ర పోటీ నెలకొంది. తాను సూచించిన వారిని గెలిపించాలని ఓ మండల నాయకుడు తమ వర్గం కార్యకర్తలను కోరుతున్నారు. గ్రామంలో అధికార పార్టీ జిల్లా నాయకుడి అండతో మరో ఇద్దరు పోటీలో ఉన్నారు. ఆయన సూచించిన వ్యక్తి వీబీకే అయ్యే విధంగా సంఘాల సభ్యులతో ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు సభ్యులు చర్చించుకుంటున్నారు. గ్రామంలో మొత్తం 47 సంఘాలు ఉండగా, అందులో మహిళా సమాఖ్య నిబంధనలను పాటించకుండా అక్రమాలకు పాల్పడిన 18 సంఘాలను తొలగించారు. 29 సంఘాలు మాత్రమే వీబీకే ఎన్నికలో పాల్గొంటున్నాయి. అందులో సుమారు 300 మంది సభ్యులు ఉన్నారు. వీబీకే పోస్టు సాధించేందుకు రెండు వర్గాల్లో ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు.

పోలీస్ శాలరీ ప్యాకేజీ పాలసీ అండ: ఎస్పీ



కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న ఎస్పీ నర్సింహ

సూర్యాపేటక్రైం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎస్‌బీఐ ద్వారా పోలీసులకు ప్రత్యేకంగా కల్పించిన పోలీస్‌శాలరీ ప్యాకేజీ ఇన్సూరెన్స్ పాలసీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్పీ కొత్తపల్లి నర్సింహ అన్నారు. కోదాడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాంబాబు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఎస్‌బీఐ పోలీస్‌శాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా మంజూరైన కోటి రూపాయల చెక్కును బాధిత కుటుంబసభ్యులకు ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఎస్‌బీఐ ఆధ్వర్యంలో పోలీసులకు ప్రత్యేకంగా కల్పించిన ఇన్సూరెన్స్ పాలసీ పోలీస్ కుటుంబాలకు బాసటగా నిలిచిందన్నారు. ప్రయాణ సమయాల్లో పోలీసులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఏవో మంజుభార్గవి, ఎస్‌బీఐ రామారావు, పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, ఎస్‌బీఐ అధికారులు అనిల్‌కుమార్, మోహన్‌కుమార్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

- పోలీస్ కుటుంబాలకు పోలీస్ చేయూత పథకం బాసటగా నిలిచిందని ఎస్పీ కొత్తపల్లి నరసింహ అన్నారు. ఇటీవల మృతిచెందిన స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ గోపగాని సత్యనారాయణ కుటుంబానికి చేయూత పథకం ద్వారా మంజూరైన రెండు లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీస్ సిబ్బంది వేతనాల నుంచి విరాళం అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, ఏవో మంజుభార్గవి, ఎస్‌బీఐ రామారావు, పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, ఆర్ఎస్ఐ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబురాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో నేడు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కొత్తపల్లి నర్సింహ అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్లను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు గోళ్లమూడి రమేష్ బాబు, వనమాల వెంకటేశ్వర్లు, తల్లాడ రామచంద్రయ్య, దేవరశెట్టి నాగరాజు, వల్లపట్ల దయానంద్, క్రాంతికుమార్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

'పేట'లో తూకాల దందా..!



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం రాసులు(పాతచిత్రం)

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో కమీషన్‌దారులు, గుమస్తాలు, దడవాయిలు తూకాల దందా సాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రైతులు, మిల్లర్లను మోసం చేసి తప్పుడు తూకాలు చూపించిన కొంతమంది కమీషన్‌దారులు, గుమస్తాలు, దడవాయిలు పర్సంటేజీల పరంగా పంచుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రెండు మిల్లుల యజమాన్యాలు ఏళ్ల నుంచి గుమస్తాలుగా పనిచేస్తున్న ఇద్దరిని తొలగించినట్లు తెలుస్తోంది.

(ఆంధ్రజ్యోతి-భానుపురి)

తప్పుడు తూకాలకు పాల్పడిన కొందరు కమీషన్‌దారులపై గుర్రుమంటున్న మిల్లర్లు, ఆడ్తి వ్యాపారుల సంఘం కమిటీ ఏ నిర్ణయం తీసుకుంటుందోనని చర్చ సాగుతోంది. సూర్యాపేట మార్కెట్‌లోని అడ్తి వ్యాపారుల కమిటీకి, మిల్ల

ఇద్దరు గుమస్తాల తొలగింపు

ర్లకు వారం రోజుల నుంచి తర్జనభర్జనలు జరుగుతున్నాయి. రెండు సంవత్సరాల తక్‌పట్టీలు సేకరించి సంఘానికి తీసుకురావాలని చెప్పినట్లు సమాచారం. రైతుల నుంచి మార్కెట్‌లో 66 కేజీలు కాంటాలు వేసి మిల్లులకు సైతం 61 కేజీల తూకం చూపించి డబ్బులు నొక్కినట్లు గుసగుసలు విన్పస్తున్నాయి. కాంటాలు వేసిన ధాన్యం 61కేజీలతో మిల్లులకు పంపిస్తూ 66 కేజీలకు బిల్లులు తీసుకున్నట్లు బయటికి తెలియడంతో ఇద్దరు సీనియర్ గుమాస్తాలను తొలగించారు. రెండు సంవత్సరాల నుంచి రైతులు, మిల్లర్లకు తప్పుడు తూకాలకు పాల్పడిన 23 మంది కమీషన్‌దారులు చూపించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెట్‌లోని 1వ నెంబర్ షెడ్‌లో ఆరుగురు, రెండో నెంబర్‌లో ముగ్గురు, 3వ నెంబర్‌లో 2, 4వ నెంబర్‌లో 2, 8వ నెంబర్‌లో 2, 9వ నెంబర్‌లో 2, 10 నెంబర్‌లో 1, 11 నెంబర్‌లో 1, 12వ నెంబర్‌లో 1, 14వ నెంబర్‌లో 3, పత్తి షెడ్‌లో ఇద్దరు కమీషన్ దారులు తప్పుడు తూకాల దందాలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మార్కెట్‌కు ఖమ్మం, మద్రిపెడ, కొడిచర్ల, తానంచర్ల, కోదాడ, నడిగూడెం, కుసుమంచి, పాలేరు, నాయకన్‌గూడెం నుంచి ధాన్యం తీసుకురావడానికి ట్రాక్టరు డ్రైవర్లకు మాముళ్లు ముట్టజెప్పి ఈ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు రైతులను సైతం మభ్యపెట్టి దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

50 పైసలు ఎక్కువ

సూర్యాపేట మార్కెట్‌లో కమీషన్‌దారులు నిబంధనల ప్రకారం 100కు రూ.2 తీసుకోవాల్సి ఉంది. ఖరీదుదారులు సకాలంలో డబ్బులు ఇవ్వకుండా వాయిదా పెడుతుండడంతో రూ.2.50 కమీషన్ తీసుకోవడం నాలుగు సంవత్సరాల నుంచి కమీషన్‌దారుల అనవాయితీగా వస్తోంది. ఓ కమీషన్‌దారుడు మాత్రం రూ.2 కమీషన్ తీసుకుంటుండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రాక్టర్ డ్రైవర్లకు సైతం మామూళ్ల ఎలా ఇస్తున్నారని ప్రశ్నలు రేకేత్తిస్తున్న నేపథ్యంలో ఆకాశరామన్న ఉత్తరం బయటికి రావడం విశేషం.

విచారణ చేస్తున్నాం

కాంటాలు, రికార్డులను పరిశీలిస్తున్నాం. కొంత మంది కమీషన్‌దారులు 66 కిలోలకు 61 కిలోల ధాన్యం మిల్లర్లకు పంపించినట్లు, 5 కిలోలు తేడాలు వచ్చినట్లు ఇటీవల మా దృష్టికి వచ్చింది. ఈ విషయమై విచారణ చేస్తున్నాం. విచారణలో నిజమని తెలితే చర్యలు తీసుకుంటాం.

ఫసియోద్దీన్, మార్కెట్ కార్యదర్శి

ధాన్యం కొనుగోలు చేయాలి



కుంచమర్తి-అడివెంల రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

అర్వపల్లి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): వర్షాల భయంతో ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తీసుకెళ్తే తేమ పేరుతో కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్త చేశారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ మండలంలోని కుంచమర్తి-అడివెంల రహదారిపై గురువారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి 20 రోజులు గడిచినా నేటికీ కొనుగోలు ప్రారంభించలేదన్నారు. వెంటనే కాంటాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. గంటసేపు రాస్తారోకో చేయడంతో విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీకాంత్, పోలీసులు, వ్యవసాయాధికారి సత్యం ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వచ్చి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేస్తామని సర్దిచెప్పడంతో రైతులు శాంతించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఏర్పడింది. కార్యక్రమంలో రైతులు భాస్కర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నర్సయ్య, మన్నె బలరాములు, దయాకర్‌రెడ్డి, నిర్మలమ్మ, తౌటి నర్సమ్మ, పద్మ, వినోద, గౌసోద్దీన్, అరుణ్ పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

తిరుపమ్మ మృతి



తిరుపమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పశ్యపద్మ, నాయకులు

పెన్‌పహాడ్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధురాలు దొంతిరెడ్డి తిరుపమ్మ(95) బుధవారం మృతి చెందారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చింతలమ్మగూడెంలో రజాకార్ల దాడిని ఆమె తిప్పికొట్టారు. గురువారం చీదెళ్ల గ్రామంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ తిరుపమ్మ జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. చీదెళ్ల గ్రామంలో భర్త శంబిరెడ్డి ఆశయ సాధన కోసం ఆమె కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొప్పోజు సూర్యానారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, ఎం వెంకటేశ్వర్లు, చిల్లంచర్ల ప్రభాకర్, గుర్రం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఖ్యాతి ప్రపంచానికి చాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ సైదులు

తుంగతుర్తి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): క్రీడలు జాతీయ సమైక్యతా భావాన్ని పెంచుతాయని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో మూడు రోజులు జరగనున్న 11వ జోనల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌ను గురువారం ప్రారంభించారు. ఎస్సీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో సీఎం రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అంతకుముందు జోనల్ అధికారి అరుణకుమారి జ్యోతి వెలిగించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల డీసీవో జె. శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసీల్దార్ దయానందం, సీఐ నరసింహారావు, ఎస్ఐ క్రాంతికుమార్, ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నర్సయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల యల్లయ్య పాల్గొన్నారు.



ఫీజురీయిర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

సూర్యాపేటఅర్బన్, నవంబరు 6, (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద గురువారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. 22నెలలుగా ప్రభుత్వం వివిధ ప్రైవేట్ యాజమాన్య కళాశాలలో ఇంజనీరింగ్, న్యాయవిద్య, నర్సింగ్, పాలిటెక్నిక్, బీఈడీ, డిగ్రీ పోస్టు గ్రాడియేషన్ విద్యార్థులు చదువుతున్నారన్నారు. రెండు సంవత్సరాలుగా రూ. 12వేల కోట్ల బకాయి ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మదనాచారి. నాగరాజుయాదవ్, నాగేంద్రబాబు, శ్యాంకుమార్, మనోజ్ పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ జేఏసీ నాయకులు భద్రబోయిన సైదులు

ప్రయాణం.. ప్రాణసంకటం

● ధ్వంసమై గుంతలమయంగా ప్రధాన రహదారులు
● వర్షాలతో నీరు నిలిచి ప్రమాదకరంగా ప్రయాణం
● మంత్రి హెచ్చరికలు పట్టించుకోని టిప్పర్ల యజమానులు

ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి తిరిగి వచ్చే వరకు నమ్మకం లేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదాలకు రహదారులు నిలయాలుగా మారాయి. రంగారెడ్డి జిల్లా మీర్జాగూడ వద్ద రోడ్డుపై గుంతను తప్పించబోయి లారీ, టిప్పర్ ఢీకొన్న ఘటనలో 19 మంది మృతి చెందారు. గల్లీ నుంచి ప్రధాన రహదారుల వరకూ గుంతలమయంగా మారిన దారుల్లో ప్రయాణం నిత్యం ప్రాణ సంకటంగా మారింది. వానలు పడినప్పుడు ఈ తిప్పలు రెండింతలు అవుతున్నాయి. ఎక్కడ ఏ స్థాయిలో గుంత ఉందో తెలియక, రహదారులపై నిలిచిన నీటిలోనే బిక్కుబిక్కుమంటూ సాగిపోవాల్సి వస్తోంది.


బాడీ పరిధిని దాటి టార్పాలిన్ కట్టుకోకుండా వెళ్తున్న టిప్పర్

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

రంగారెడ్డి జిల్లా మీర్జాగూడ వద్ద తాండూరు ఆర్టీసీ బస్సు టిప్పర్ వాహనం ఢీకొన్న ఘటన కొందరికి కడుపుకోత, మరికొందరికి గుండెకోత మిగిల్చింది. బస్సులోని 19మంది ప్రయాణికులు మృతి చెందారు. టిప్పర్ విధ్వంసంతో అమాయకుల ప్రాణాలు కంకరకుప్పలో సమాధయ్యాయి. అయితే ఈ ప్రమాదానికి రోడ్డుపై గుంతలో కారణమని ప్రాథమికంగా తేల్చారు. గుంతను తప్పించబోయే క్రమంలోనే అధికవేగం, అధికలోడుతో వెళ్లిన టిప్పర్ వల్లే ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం అధిక లోడ్‌తో వెళ్లే టిప్పర్‌లపై స్పందించింది. నిబంధనలు పాటించకుండా ఓవర్‌లోడ్‌తో వెళ్లే టిప్పర్‌లపై కేసులు నమోదు చేస్తామని, భారీగా చలాన్లు విధిస్తామని హెచ్చరించింది. ఘటన జరిగిన ఒకటి రెండురోజులు అధికారులు కూడా హడావుడి చేశారు. అయినా టిప్పర్‌ల తీరు మారడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికలోడ్ వేసుకోవద్దని, టిప్పర్ లోడుపై తప్పనిసరిగా టార్పాలిన్ కప్పాల్సిందేనని మంత్రి ప్రభాకర్ ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే టిప్పర్‌లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కానీ నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని కొన్ని గ్రామాల్లోని క్రషర్ కంపెనీల నుంచి నిత్యం నడిచే టిప్పర్ యజమానులు ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోవడం లేదు. ఎప్పటిలాగే ఇష్టానుసారంగా అధికలోడ్‌తో, టార్పాలిన్‌లు లేకుండా మట్టి, కంకరలను తరలిస్తున్నారు. టిప్పర్ బాడీ కన్నా ఎక్కువ ఎత్తులో కంకరను లోడ్ చేసుకుని టార్పాలిన్ లేకుండా ప్రయాణిస్తున్నాయి.



నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘించి ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్‌గా నడిపే వాహనాలపై కేసులు నమోదు చేస్తాం. కంకర ఇతర లోడును బాడీ లెవెల్‌లో మాత్రమే రవాణా చేయాలి. దాంతో పాటు రోడ్లపై ప్రయాణించే ఇతర వాహనాలు, పాదచారులకు ఇబ్బంది కలగకుండా టార్పాలిన్ కట్టుకోవాలి. ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్‌తో వెళ్తే సదరు వాహనాలపై చర్యలు తప్పవు.

దగ్గుల క్రాంతికుమార్, ఎస్‌ఐ, నార్కట్‌పల్లి

ముగ్గురిని మింగిన కల్వర్టు.. అవ్వాలి అలర్ట్



నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని బాజకుంట గ్రామం వద్ద నార్కట్‌పల్లి-అమ్మనబోలు ఆర్అండ్‌బీ రహదారిపై ఉన్న కల్వర్టు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. అడుగుల మేర విచ్చుకుని గుంతలు ఏర్పడ్డాయి. భారీవర్షాల సమయంలో కల్వర్టుపై నుంచి వరద ప్రవహిస్తుంటుంది. ఆ సమయంలో ఏమాత్రం వాహనం అదుపుతప్పినా ప్రమాదం చోటుచేసుకున్నట్టే. అక్టోబరులో ఇదే ప్రదేశం వద్ద ముగ్గురు స్కూటరిస్టులు చనిపోగా, మరికొందరు గాయపడ్డట్లు స్థానికులు తెలిపారు.

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

హద్దు దాటితే.. అంతే

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ రూరల్)



కోదాడ-జడ్చర్ల రహదారిపై నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామం వద్ద బంధంపై ఏర్పాటుచేసిన బ్రిడ్జి రెయిలింగ్ దెబ్బతింది. ప్రమాదాలకు నెలవుగా కనిపిస్తున్నా ఏడాది నుంచి మరుమ్మతులు చేపట్టలేదు. నిత్యం ఇదే దారిలో వెళ్లే అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని, వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



తుంగపాడు బంధంపై వంతెనపై రెయిలింగ్ దెబ్బతిన్న ఏళ్లు గడుస్తున్నా అధికారులు పట్టిం చుకోవడంలేదు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా వంతెన మరమ్మతు పనులు చేపట్టాలి.

సామ రవి (తుంగపాడు)

అటూ ఇటూ ప్రయాణం



యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణం నుంచి వలిగొండకు వెళ్లే రహదారిపై గుంతలు రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. వర్షాలతో రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. హైదరాబాద్-విజయవాడ హైవే నుంచి 100 మీటర్ల వరకు పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఏ దారిన వారు వెళ్లే అవకాశం లేకపోవడంతో అటూ ఇటూ వెళ్తూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. పాదాచారులు కూడా నరకయాతన అనుభవిస్తున్నారు. గుంతలను పూడ్చి వేసి రాకపోకలకు మార్గమం సుగుమం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్ కోరారు.

(ఆంధ్రజ్యోతి-చౌటుప్పల్ టౌన్)

కాలు కదపాలంటే


బీఎస్ఆర్ కాలనీలో గుంతలమయమై రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని పలు వార్డుల్లో రోడ్లు గుంతలమయంగా మారాయి. వర్షాల సమయంలో గుంతల్లో నీరు నిలిచి బయటకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారింది. 18వ వార్డు, బొడ్రాయిబజార్, పాత పోలీస్‌స్టేషన్, ముత్యాలమ్మ బజార్‌కు వెళ్లే రోడ్డు, మార్కెట్‌రోడ్డు, గ్రామీణ బ్యాంక్‌కు వెళ్లేదారులు ప్రమాదకరంగా మారాయని స్థానికులు తెలిపారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-దేవరకొండ)

దెబ్బతిన్న డివైడర్



యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రం భువనగిరి పట్టణ ప్రధానరహదారిపై ఉన్న డివైడర్ పలుచోట్ల వాహనాలు ఢీకొని ధ్వంసమైంది. సుమారు రెండున్నర కిలోమీటర్లు ఉన్న డివైడర్‌కు సంబంధించి యూటర్న్, రోడ్డు దాటేందుకు అనువుగా ఉన్న పలుప్రాంతాల్లో వాహనాలు ఢీకొని రాళ్లు తేలడం, కొన్నిరాళ్లు రోడ్డుపైకి జారిపడ్డాయి. ధ్వంసమైన చోట మునిసిపాలిటీ మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్)

సాగర్‌లో బేకరీ సీజ్


బేకరీ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

నాగార్జునసాగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా నందికొండ పట్టణంలోని నాణ్యతా ప్రమాణాలు పాటించని మణికంఠ బేకరీ దుకాణాన్ని జిల్లా ఆహార భద్రతా అధికారులు సీజ్ చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు గురువారం తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్‌రెడ్డి తెలిపారు. బేకరీ నిర్వహిస్తున్న యజమాని ఇంట్లో తనిఖీ చేయగా తినుబండారాల తయారీలో కాలపరిమితి దాటిన ముడి పదార్థాలను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఫంగస్ పట్టిన పదార్థాలు, కుళ్లిపోయిన కోడిగుడ్లు, హానికారక రంగులను వినియోగిస్తున్నారని, ఎక్కడా నిబంధనలు పాటించడం లేదని ఆయన తెలిపారు. పక్కనే గురుకుల పాఠశాల ఉండటంతో వీటిని విక్రయిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఈ విషయంలో జాగ్రత్త పడాలని విద్యార్థులకు ఆయన సూచించారు. నిబంధనలు పాటించని బేకరీకి నోటీసులు జారీ చేసి నెల రోజులు సీజ్ చేస్తున్నట్లు శివశంకర్‌రెడ్డి తెలిపారు.

శతవసంత వేడుక

● 102 ఏళ్ల వృద్ధుడికి గ్రామాభివృద్ధి కమిటీ సన్మానం


తొండ గ్రామంలో శతాధిక వృద్ధుడు సోమయ్య, సతీమణి రామక్కలను సన్మానిస్తున్న అభ్యుదయ కమిటీ సభ్యులు

వందేళ్లు పూర్తి చేసుకున్న ఓ వృద్ధుడిని గ్రామాభివృద్ధి కమిటీ సన్మానించింది. ఆయన జన్మదినాన్ని వేడుకగా జరిపించారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన ఓడపల్లి సోమయ్యకు 102 ఏళ్లు. ఆయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. మనమళ్లు, మనమరాళ్లు కలిపి 25 మంది. నాలుగు తరాలను చూసిన సోమయ్యను, ఆయన సతీమణి రామక్కతో గురువారం కేక్ కట్ చేయించి, శాలువాతో కమిటీ సన్మానించింది. వందేళ్లు జీవించిన వ్యక్తి గ్రామంలో ఉండటం, వారి అనుభవాలు గ్రామాభివృద్ధికి తోడ్పడతాయని కమిటీ బాధ్యులు గొడుగు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఏసీ రెడ్డి, లక్ష్మణ్, వెంకన్న, నరేష్, కృష్ణయ్య, జే మహేష్, ఉప్పలయ్య, యాదగిరి, రవీందర్, రామకృష్ణ, భాస్కర్, బాలరాజు, లక్ష్మయ్య, సోమనర్సయ్య, భిక్షం, మల్లేష్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

(ఆంధ్రజ్యోతి-తిరుమలగిరి రూరల్)

కమిషనర్ ఛాంబర్‌లో ఫర్నీచర్ ధ్వంసం

● గుట్ట మునిసిపాలిటీలో దుండగుల దాడి


దుండగుల దాడిలో ధ్వంసమైన ఫర్నీచర్, కంప్యూటర్లు

యాదగిరిగుట్ట రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మునిసిపాలిటీలో గుర్తుతెలియని దుండగులు దాడి చేసి ఫర్నీచర్, కంప్యూటర్‌లను ధ్వంసం చేశారు. కమిషనర్ మిర్యాల లింగస్వామి గురువారం తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కార్తీకపౌర్ణమి సెలవు అయినప్పటికీ రోజూ మాదిరే కొంతమంది సిబ్బంది తమ పెండింగ్ పనులు పూర్తి చేసుకుని సాయంత్రం ఇంటికి వెళ్లిపోయారు. పండగ నేపథ్యంలో వాచ్‌మన్ రాత్రి ఇంటికి వెళ్లి మధ్య రాత్రి కార్యాలయానికి వచ్చాడు. అప్పటికే గుర్తుతెలియని దుండగులు కార్యాలయ తాళాలు పగులగొట్టి కమిషనర్ ఛాంబర్‌లోని ఫర్నీచర్, కంప్యూటర్లను, కార్యాలయంలో 13 గదుల తాళాలు పగులగొట్టి అకౌంటెంట్ బీరువా తాళం పగులగొట్టి పలు ఫైళ్లను ధ్వంసం చేసినట్లు గుర్తించాడు. వెంటనే తమకు సమాచారం ఇవ్వడంతో సీఐ భాస్కర్‌కు తెలియజేసినట్లు కమిషనర్ లింగస్వామి తెలిపారు. సంఘటనా స్థలాన్ని క్లూస్‌టీం, సీఐ భాస్కర్ పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఆయనతో పాటు శానిటరీ ఎస్‌ఐ సురేందర్‌గౌడ్, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ దండు కిరణ్‌బాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో పశువుల కాపరి, గేదె మృతి


మల్లయ్య(ఫైల్)

రామన్నపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో పశువుల కాపరి, గేదె మృతి చెందాయి. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో ఈ నెల 5న జరిగింది. తుమ్మలగూడెం గ్రామానికి చెందిన గేదెల కాపరి గొర్ల మల్లయ్య(70) రోజు మాదిరిగానే గేదెలను మేపడానికి వెళ్లాడు. సాయంత్రం ఓ గేదె పొలం వైపు వెళ్లడంతో మళ్లించేందుకు వెళుతూ బురదలో ఉన్న సర్వీసు తీగకు తగిలాడు. దీంతో విద్యుదాఘాతానికి గురై మల్లయ్యతో పాటు గేదె అక్కడికక్కడే మృతి చెందింది. రాత్రి మల్లయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతికారు. గురువారం ఉదయం బావుల వద్దకు రైతులు మల్లయ్యను చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..

చిట్యాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చిట్యాల శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందినట్లు ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు. గాంధీ ఆసుపత్రి చికిత్సపొందుతున్న అక్కను చూసేందుకు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పంతం సువర్ణరాజు(19) మంగళవారం రాత్రి 10గంటల ప్రాంతంలో సూర్యాపేట నుంచి ద్విచక్రవాహనంపై హైదరాబాద్‌కు బయలుదేరాడు. చిట్యాల శివారులో అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. సువర్ణరాజు తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తప్పిన పెనుప్రమాదం



ప్రమాదంలో దెబ్బతిన ఆర్టీసీ బస్సు

ఆత్మకూరు(ఎం), నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లాలో ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. ఆత్మకూరు(ఎం) మండలం రాయిపల్లి మూలమలుపు వద్ద గురువారం ఇసుక లారీ తగలడంతో ఆర్టీసీ బస్సు పాక్షికంగా దెబ్బతింది. ఆర్టీసీ డ్రైవర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూర్ డిపోకు చెందిన డీలక్స్ బస్సు మోత్కూరు నుంచి ఉప్పల్‌కు వెళ్తోంది. రాయగిరి నుంచి మోత్కూరు వైపునకు వస్తున్న ఇసుక లారీ ఆత్మకూరు(ఎం) మండలం రాయిపల్లి మూలమలుపు వద్దకు రాగానే అతివేగంతో ఆర్టీసీ బస్సును తాకుతూ వెళ్లింది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు గట్టిగా కేకలు వేయడంతో బస్సును నిలిపారు. బస్సు కుడివైపు పాక్షికంగా దెబ్బతింది. అప్పటికే లారీ వెళ్లిపోవడంతో డ్రైవరు డయల్-100కు ఫోన్ చేసి విషయం చేరవేశాడు. కప్రాయపల్లి వద్ద పోలీసులు లారీ ని పట్టుకొని పోలీస్‌స్టేషన్ తరలించారు. బస్సులో ఉన్న 24 మంది ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. ఇతర బస్సులలో వారిని గమ్యస్థానానికి తరలించారు. బస్సుకు జరిగిన నష్టాన్ని భరిస్తానని లారీఓనర్ అంగీకరించడంతో సమస్య సద్దుమణిగింది.

ఫిట్‌నెస్ లేని వాహనాలు సీజ్

చౌటుప్పల్ రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం శివారు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జిల్లా రవాణాశాఖ అధికారులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఫిట్‌నెస్ సెంటర్ వద్ద పలు వాహనాలను నిలిపి తనిఖీచేశారు. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారులు మాట్లాడుతూ వికారాబాద్‌లో జరిగిన సంఘటన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పేరుకే విలేకరి..చేసేది దొంగతనం


వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాజు, ఎస్‌ఐ రాంమూర్తి

చింతపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఓ పత్రికలో విలేకరిగా పనిచేస్తున్నట్లు కనిపిస్తూనే చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్‌ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలకేంద్రానికి చెందిన షేక్ అలీ ఓ పత్రికలో విలేకరిగా పనిచేస్తున్నాడు. 2019లో చింతపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెండు కంప్యూటర్లతో పాటు ఎల్ఈడీ స్ర్కీన్‌ను చోరీ చేశాడు. తహసీల్దార్ సునంద ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానం, ఫింగర్ ప్రింట్స్ ఆధారంగా చోరీలకు పాల్పడిన వ్యక్తి విలేకరిగా పనిచేస్తున్న అలీగా గుర్తించారు. మర్రిగూడ మండలం శివన్నగూడకు చెందిన గ్యార రమణతో కలిసి చోరీలకు పాల్పడేవాడని, రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు సీఐ, ఎస్‌ఐలు తెలిపారు. అదేవిధంగా వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో చీటింగ్ కేసుతో పాటు రాత్రివేళ కారు బ్యాటరీలు చోరీ చేస్తూ విలాసవంతమైన జీవితాన్ని గడిపేవాడని తెలిపారు. నిందితుడి నుంచి మానిటర్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



కేసు వివరాలు వెల్లడిస్తున్న పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య

సూర్యాపేటక్రైం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్, ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ ఏ వెంకటయ్య తెలిపారు. గురువారం రాత్రి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. సూర్యాపేట పట్టణ పరిధిలోని భాషానాయక్ తండాకు చెందిన ప్రస్తుతం తిరుమలగిరి మునిసిపల్ కేంద్రంలో నివసిస్తున్న గడ్డం లక్ష్మణ్‌కుమార్ కొంతకాలంగా మాయమాటలతో మోసం చేస్తున్నాడు. సూర్యాపేట, తిరుమలగిరి, హైదరాబాద్, నెల్లూరు ప్రాంతాల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయక ప్రజలను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకుని మోసగిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట పట్టణంలో ఒక మహిళను కూడా ఉద్యోగాల పేరుతో నమ్మించి వారి వద్ద నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి మోసగించాడని సీఐ తెలిపారు. ఇలా సుమారు రూ.3 కోట్ల వరకు వసూలు చేశాడని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు లక్ష్మణ్‌కుమార్‌ను గురువారం పట్టణ ఎస్‌ఐ శివతేజ తన సిబ్బందితో కలిసి తిరుమలగిరి పట్టణంలో ఉండగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్‌ఐ శివతేజ, సిబ్బంది శ్రీరాములు ఉన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

తుర్కపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పేకాడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి ఎస్‌ఐ తక్యుద్దీన్ తెలిపారు. గోపాల్‌పూర్ గ్రామంలో గురువారం పేకాట స్థావరంపై దాడి చేసి బక్కల కనకయ్య, బక్కల రమేశ్, మందరి నవీన్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. నిందితుల నుంచి రూ.2,040లు నగదు, ఐదు సెల్‌ఫోన్లు, ఒక పేకముక్కల సెట్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కలెక్టర్ ఆదేశాలతో ఎంపీడీవో విచారణ


విచారణ జరుపుతున్న ఎంపీడీవో

కొండమల్లేపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పింఛన్లు సక్రమంగా పంపిణీ చేయడం లేదన్న ఫిర్యాదులపై నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలోని దేవరోనితండాలో అధికారులు విచారణ చేపట్టారు. తపాలా సిబ్బంది జహంగీర్ రెండు, మూడు నెలలకు ఒకసారి పింఛన్లు చెల్లిస్తున్నాడని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి గురువారం గ్రామస్థుడు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టాలని ఎంపీడీవో స్వర్ణలతను కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవోతో పాటు ముగ్గురు కార్యదర్శులు కలిసి తండా వాసుల నుంచి వివరాలు సేకరించారు. సక్రమంగా పింఛన్లు పంపిణీ చేయడం లబ్ధిదారులు తెలపడంతో జహంగీర్‌ను గ్రామానికి పిలిపించి విచారించారు. అయితే ప్రతి నెలా సక్రమంగా చెల్లిస్తున్నట్లు జహంగీర్ తెలిపారు. ఈ క్రమంలో తండాకు చెందిన రాజు, జహంగీర్‌ల మధ్య వాగ్వాదం పెరగడంతో జహంగీర్‌పై రాజు చేయిచేసుకున్నాడు. తనపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. పింఛన్ల ఉదంతంపై నివేదికను కలెక్టర్‌కు పంపిస్తామని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విచారణలో పంచాయతీ కార్యదర్శులు డాకునాయక్, సరస్వతి, కిరణ్ తదితరులున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బొమ్మలరామారం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి చెందిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామస్థులు గురువారం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పలుకు రమేష్(48) గ్రామానికి పక్కనే ఉన్న మేడ్చల్ జిల్లా కీసర మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి గేదెలు మేపేందుకు కూలీ పనినిమిత్తం వెళ్లాడు. ఉదయం వెళ్లిన రమేష్ సాయంత్రమైనా రాకపోవడంతో కుమారుడు అంకిరెడ్డిపల్లి గ్రామ రెవెన్యూ పరిధి ప్రాంతంలో వెతికాడు. అనుమానాస్పద స్థితిలో పడిఉండడం గమనించి గ్రామస్థులకు, మేడ్చల్ జిల్లా కీసర మండలం పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటనా స్థలంలో రమేష్ పర్సు, డబ్బులు వేర్వేరు ప్రదేశాల్లో పడి ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీంను రప్పించాలని సంఘటనా స్థలంలో ఆందోళన చేశారు. పోలీసులు వారికి నచ్చజెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.

జాతీయ మల్లకంబ్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మంజుల, చైర్మన్ కృష్ణారావు

చౌటుప్పల్ టౌన్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని ట్రినిటీ విద్యాసంస్థలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మల్లకంబ్(పోల్‌పై యోగా) జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రజట్టుకు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 24, 25వ తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొంటారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలో ఈ నెల 4, 5వ తేదీల్లో మల్లఖంబ్ రాష్ట్రజట్టు ఎంపిక పోటీలు నిర్వహిం చారు. 17 సంవత్సరాల బాలుర విభాగంలో శ్రీహర్ష, 14 సంవత్సరాల బాలుర విభాగంలో బి. చరణ్ సాయి, విఘ్నేష్ ఎంపికయ్యారు. మరో ఐదుగురు విద్యార్థులు స్టాండ్‌బైగా ఎంపికయ్యారు. విద్యార్థులను ట్రినిటీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మంజుల, చైర్మన్ కృష్ణారావు తదితరులు అభినందించారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

తిప్పర్తి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని మామిడాల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హ్యాడ్‌బాల్ ఉమ్మడి జిల్లా సెలక్షన్‌లో 14 సంవత్సరాల బాలికల విభాగంలో జెర్రిపోతుల కీర్తి, బాలుర విభాగంలో బుచ్చాల రామ్‌చరణ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కొమరాజు యాదగిరి తెలిపారు. నారాయణపేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ బెడుదూరి సురేందర్‌రెడ్డిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, విష్ణు, శ్రీనివాస్, ఖైరొద్దీన్, సైదయ్య, జగన్మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండర్-17 విభాగంలో..



కట్టంగూరు: నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని చెర్వుఅన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని చిలుముల శివాని అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 4న చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి బాలబాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైందని ఆ పాఠశాల హెచ్‌ఎం కందాల రమ, వ్యాయామ ఉపాధ్యాయుడు చింతమల్ల పుల్లయ్య తెలిపారు. ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు కోస్గిలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. విద్యార్థినిని హెచ్‌ఎం వ్యాయామ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రాంమోహన్‌రెడ్డి, శ్రీనివాస్, కోటిలింగం, నరహరి, లింగయ్య, సంపత్‌కుమార్, మంగ అభినందించారు.

రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీల్లో తృతీయ బహుమతి



సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

కట్టంగూరు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): టీజీఐఆర్‌డీ సంస్థ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ కాంపిటీషన్-2025 పోటీలు గురువారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో నిర్వహించారు. డ్యాన్స్ విభాగంలో నల్లగొండ జిల్లా కట్టంగూరు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం 10వ తరగతి విద్యార్థులు లక్ష్మీప్రసన్న, నిమిష, ప్రియాంక, వైష్ణవి రాష్ట్రస్థాయి తృతీయ బహుమతికి ఎంపికయ్యారు. విద్యార్థులకు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలస్, అడిషనల్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. రాధారెడ్డి నగదు రూ.2వేల నగదుతో పాటు ప్రశంశా పత్రాలు అందజేశారు. విద్యార్థులను పాఠశాల ఎస్‌వో నీలాంబరి, ఉపాధ్యాయులు అభినందించారు.

జోనల్‌స్థాయి క్రీడలు ప్రారంభం



వాలీబాల్‌లో తలపడుతున్న క్రీడాకారులు

రాజాపేట, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలకేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను డీసీవోలు శ్రీనివాసరావు, సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మార్చ్‌పాస్ట్ నిర్వహించారు. ప్రతి క్రీడాకారుడు క్రీడాపోటీలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగాలన్నారు. కార్యక్రమంలో క్రీడల సమన్వయ కర్త శ్రీనివాస్, వైస్ ప్రిన్స్‌పాల్ వేణుప్రసాద్, పీడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దొరక్క..



నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత ఏర్పడింది. ఆగామోత్కూర్, బీమనపల్లి, కల్వలపాలెం, చిరుమర్తి, పాలేరు వాగుపై ఉన్న చెక్‌డ్యామ్‌లు అలుగుపోయడంతో ఇసుక దొరకకపోవడంతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. దీంతో ఆగామోత్కూర్ వాగులో నుంచి ఇసుకను వాగుఒడ్డుకు వేసి ఎడ్లబండి సాయంతో ఇసుక తరలిస్తున్నారు. ఒక్కో ఎడ్ల బండికి దూరాన్ని బట్టి అదే గ్రామంలో అయితే రూ.500, పక్క గ్రామాలకు తరలిస్తే రూ. 1,100 నుంచి రూ.1,500 వరకు తీసుకుంటున్నారు. ● ఆంధ్రజ్యోతి -మాడ్గులపల్లి

లిఫ్ట్ పనులు నీటి మూటలే

● నత్తనడకన తోపుచర్ల లిఫ్టు పనులు ● పూర్తయితే 316 ఎకరాలకు నీరు ● మరో 500 ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం



కొనసాగుతున్న తోపుచర్ల పంప్‌హౌస్ పనులు

మాడ్గులపల్లి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): భూగర్భజలాలు పెంపొందించాలనే లక్ష్యంతో ఎత్తిపోతల పథకాలు మంజూరు చేసినా పనులు ముందుకు సాగడంలేదు. లిఫ్ట్ పనులు పూర్తిచేసి చెరువులు నింపుతామని ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వచ్చి నాయకులు ప్రచారం చేసిన మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయి. రూ.10కోట్లతో తోపుచర్ల లిఫ్టు పనులు చేపడతామని గత ప్రభుత్వం ప్రకటించినా అధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. లిఫ్టు పనులు పూర్తయితే మేలు జరుగుతుందనుకున్నా పనులు నత్తనడకగా కొనసాగడంతో రైతులు అయోమయంలో ఉన్నారు. నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలంలోని నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఎల్-14 స్టేజ్ 1-పంప్ హౌస్ నుంచి తోపుచర్ల, పుచ్చకాయలగూడెం, సీత్యాతండా, దేవతల బావిగూడెం, గణపతివారిగూడెం, బొమ్మకల్ గ్రామాల గొలుసు కట్టు చెరువులు నింపేందుకు లిఫ్టు మంజూరైంది. భూములు సర్వే చేసి వేములపల్లి మండల పరిధిలోని ఎల్-14 స్టేజ్-1 పంప్‌హౌస్ నుంచి తోపుచర్ల, పుచ్చకాయలగూడెం వరకు 5.6 కిలో మీటర్ల మేర భూగర్భ పైపులైన్ వేసి చివరి చెరువులకు నీటిని నింపేందుకు వీలుగా ఉంటుందని అధికారులు ప్రతిపాదించారు. తోపుచర్ల గ్రామంలోని పెద్ద చెరువు, చిన్న చెరువు, సీత్యాతండా చెరువు, గణపతివారి గూడెం చెరువు, దేవతల బావిగూడెం చెరువు, బొమ్మకల్ చెరువులోకి నీటిని నింపడం ద్వారా సాగు, తాగునీటి కష్టాలు తీరతాయని అను కున్న రైతులకు నిరాశే మిగిలింది. ఇప్పటివరకు లిఫ్టు పనులు పూర్తికాక వ్యవసాయ ఆధారమైన పత్తి, వరిపంటను సేద్యం చేస్తున్నారు. ఆరు చెరువులను నింపడం ద్వారా 316 ఎకరాలకు నీరందే అవకాశమున్నా అనుకున్న స్థాయిలో పనులు జరగకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. లిఫ్టు పనులు పూర్తయి చెరువులోకి నీరు చేరి భూగర్భజలాలు వృద్ధి చెందడంతోపాటు బోరుబావుల కింద సుమారు మరో 500ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశముందని రైతులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిరెండు సంవత్సరాలు అయినా లిఫ్టు పనుల్లో పంప్‌హౌస్ పనులు మాత్రమే పూర్తయిందని అధికారులు పేర్కొన్నారు.

పైపులైన్ పనులు త్వరలో చేపడతాం

మాడ్గులపల్లి తోపుచర్ల లిఫ్టు పంప్‌హౌస్ పనులు నడుస్తున్నాయి. ఎక్కువ మంది రైతులు వరి పొలాలు వేయడంతో పైపులైన్ పనులకు ఆటంకం ఏర్పడుతుంది. వేసవి వరి కోతల తర్వాత పైపులైన్ పనులను ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

వి. శివకుమార్, ఎన్ఎస్‌పీ డీఈఈ.

పైపులైన్‌కు అడ్డంకిగా..



ఎల్-14 సెకండ్ స్టేజ్ పంప్‌హౌస్

ఎల్-14 స్టేజ్1 పంప్‌హౌస్ నుంచి పుచ్చకాయలగూడెం వరకు 5.6 కిలో మీటర్ల పైపులైన్ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. గత ప్రభుత్వంలో లిఫ్టు పనులను పూర్తిచేసినా ఇప్పటివరకు పైపులైన్ పనులకు మోక్షం కలగలేదు. పంప్‌హౌస్ నుంచి పుచ్చకాయలగూడెం వరకు 5.6 కిలో మీటర్ల మేరా ఉన్న పైపులైన్‌కు వ్యవసాయ భూములు అడ్డంకిగా మారింది. ఈ సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురవడంతో 5 కిలో మీటర్ల మేరా ఉన్న భూముల్లో రైతులు వరి పంటలను సాగు చేశారు. కోతలు కోసినా మళ్లీ వేసవి పంటకు రైతులు నార్లు పోసుకొని వ్యవసాయం చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. దీంతో పైపులైన్ ఏర్పాటు ప్రక్రియ ఈ సీజన్‌లో జరిగే అవకాశం లేదు. రైతులతో మాట్లాడి పైపులైన్ పనులను చేపడితే పైపులైన్ ఏర్పాటు పూర్తవుతుందని లేకపోతే ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది.

తోపుచర్ల లిఫ్టు పనులు పూర్తిచేయాలి



తోపుచర్ల లిఫ్టు పనులు త్వరగా పూర్తిచేయాలి. నీటి కోసం ప్రతిసారి ఇబ్బందులు పడుతున్నాం. వర్షాలు సమృద్ధిగా కురవడంతో చెరువుల్లోకి నీరు రావడంతో వ్యవసాయం చేసుకోగలుగుతున్నాం. లిఫ్టు పనులు ప్రారంభించి రెండేళ్లవుతున్నా ఇప్పటివరకు అధికారులు పూర్తి చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి లిఫ్టు పనులను పూర్తిచేసి చెరువులను నింపాలి.

మారుతి వెంకట్‌రెడ్డి, రైతు, బొమ్మకల్

కాల్వ వెంట మట్టి మాయం

● అనుమతి లేకుండా ఏఎమ్మార్పీ కాల్వ వెంట మట్టి తరలింపు ● పట్టించుకోని అధికారులు



ఏఎమ్మార్పీ ప్రధాన కాలువ వెంట చామలోనిబావి వద్ద మట్టి దిబ్బలు తరలింపుతో ఏర్పడిన గుంతలు

గుర్రంపోడు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ వెంట మట్టి దిబ్బలు మాయమవుతున్నాయి. ఏళ్ల తరబడి ఈ తంతు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా పడుతోంది. నిబంధనల ప్రకారం మట్టికోసం మైనింగ్‌శాఖకు దరఖాస్తు చేసుకుంటే ఆ శాఖ నుంచి నీటిపారుదలశాఖ ద్వారా మట్టి లభ్యతను గుర్తించాల్సి ఉంటుంది. ప్రభుత్వ అవసరాలకైనా కాంట్రాక్టర్ అనుమతి పొందాల్సిందే. ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ వంద కిలోమీటర్ల పొడవున ఏళ్ల తరబడి ఇవేమిలేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మట్టి తరలిస్తున్నారు. ప్రధాన కాల్వ తవ్వకంతో అప్పట్లో డీప్‌కట్ జరిగిన చోట 20మీటర్ల ఎత్తువరకు మట్టిదిబ్బలు కూడా అక్కడక్కడ ఉన్నాయి. 20ఏళ్లుగా మట్టి తరలిస్తుండడంతో చాలా వరకు మట్టి దిబ్బలు మాయమవుతున్నాయి. జేసీబీ, టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇటీవల కాలంలో ఒకరు మాత్రమే అనుమతి తీసుకున్నారని ఏఎమ్మార్పీ గుర్రంపోడు డివిజన్ అధికారులు పేర్కొంటున్నారు. ప్రధాన కాల్వ వెంట ముందుగా మట్టి తరలించి ఆ తర్వాత అక్రమాలకు పాల్పడుతున్నారు. దీంతో ప్రధాన కాల్వ వెంట దారి మినహా మట్టి పోసేందుకు అప్పట్లో ప్రభుత్వం భూ సేకరణ జరిపిన భూమి రికార్డులకు మాత్రమే పరిమితమైంది. ఏఎమ్మార్పీ ప్రాజెక్టులో వంద కిలోమీటర్ల ప్రధాన కాల్వలో గుర్రంపోడు డివిజన్ పరిధిలోని ప్రధాన కాల్వ 37వ కిలోమీటర్ నుంచి 82కిలోమీటర్ వరకు 45కిలోమీటర్ల మేర ప్రధాన కాల్వ ఇక్కడే అధికంగా ఉంది. డివిజన్ పరిధిలో 2500 ఎకరాల మేరకు భూసేకరణ జరగగా ప్రధాన కాల్వ మేజర్ కాల్వల వెంట సుమారు 300ఎకరాల వరకు ఆక్రమణలో ఉందని తెలుస్తోంది.



వాహనాలు సీజ్ చేస్తాం

ఏఎమ్మార్పీ కాల్వల వెంట రాత్రి వేళలో మట్టి టిప్పర్‌లు, ఎక్స్‌కవేటర్ల ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం ఉంది. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ నిఘా ఉంచి అనుమతులులేకుండా తరలిస్తే ఆ వాహనాలు సీజ్ చేస్తాం. మట్టి తొలగించి తాత్కాలికంగా భూమిని తమ భూమిలో పక్క రైతులు కలిపేసుకొని ఆక్రమించుకున్న ఆ భూమిపై వారికి హక్కులు ఉండవు. భూభారతి ద్వారా లెక్కలు తీసి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుంది.

● శ్రీనివాసరావు, ఏఈ

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

● సాగర్‌లో బీసీ గురుకులాల స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



విద్యార్థుల ప్రదర్శన


నాగార్జునసాగర్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని సైబర్ సీఐ, సాగర్ బీసీ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి శ్రవణ్‌కుమార్ అన్నారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహించే బీసీ గురుకులాల స్పోర్ట్స్‌మీట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. తాను కూడా 2001 లో సాగర్ బీసీ గురుకుల పాఠశాలలో పదోతరగతి చదివానని, ప్రస్తుతం సీఐగా విధులు నిర్వహిస్తున్నానని తెలిపాడు. తాను చదువుకన్న పాఠశాలకే తాను ముఖ్యఅతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం సభ్యుడు శివాజీ రాజ్, నాట్కో ఫార్మా అధికారి చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ రవికుమార్, ఏటీపీ సంతోష్, పీడీలు జ్యోతి, అరుణ, పీఈటీలు నర్సింహ, జానకీరామ్, వార్డెన్ అజయ్‌చంద్ర, ఉపాధ్యాయులు, 16 పాఠశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

మొదటి రోజు విజేతలు వీరే..



క్రీడలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రతినిధులు

లాంగ్ జంప్‌లో మూసీ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి భరత్‌చంద్ర (ప్రథమ), షార్ట్‌పుట్‌లో అనంతారం గురుకుల విద్యార్థి అరవింద్ (ప్రథమ) స్థానం, 100మీటర్ల పరుగు పందెంలో నాగార్జునసాగర్ విద్యార్థి గణేష్ (ప్రథమ), ఖోఖో పోటీల్లో నాగార్జునసాగర్ పాఠశాల (ప్రథమ) స్థానంలో నిలిచింది. వాలీబాల్‌లో సాగర్ బీసీ గురుకుల పాఠశాల జట్టు గెలుపొందగా, కబడ్డీ పోటీల్లో అనంతారం జట్టు విజేతలుగా నిలిచాయి.



స్వర్ణగిరి ఆలయంలో కార్తీక దీపోత్సవం



ఆలయంలోని విష్ణుమూర్తి శేషతల్పం

స్వర్ణగిరిలో ఆధ్యాత్మిక శోభ

భువనగిరి టౌన్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఆధ్యాత్మిక క్షేత్రం స్వర్ణగిరిలో గురువారం నిర్వహించిన సంప్రదాయ పూజలతో భక్తజనం పులకించింది. సుప్రభాత సేవ, నిత్యారాధన, సువర్ణ బిందె తీర్థ అభిషేకం నిర్వహించారు. నిత్య కల్యాణోత్సవం, నైవేద్యం సమర్పణ, కర్పూర మంగళహారతులతో తిరుసేవ నిర్వహించారు. కార్తీక దీపోత్సవంతో ఆలయం నూతన శోభను సంతరించుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



కార్తీక దీపాలతో...

శాస్త్రోక్తంగా నిత్య పూజలు



ప్రాకార మండపంలో నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో నిత్య కైంకర్యాలు గురువారం పాంచారాత్రగమ శాస్త్ర రీతిలో నిర్వహించారు. ప్రధానాలయ నైరుతి దిశలో అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రవైఢూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు గజవాహన సేవలో తీర్చిదిద్ది వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం నిర్వహించారు. ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో అధిష్టింపజేసి, విశ్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణ తంతు కొనసాగింది. ప్రభాతవేళ గర్భాలయంలో స్వామిఅమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పిన అర్చకులు నిజాభిషేకం, నిత్యార్చనలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్రదాయ రీతిలో జరిగాయి. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ. 21,04,961 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఇన్‌చార్జి ఈవో గుగులోతు రవి తెలిపారు.

వైభవంగా లక్ష్మీనరసింహుడి కల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో స్వామివారి నిత్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, ఋత్విగ్వరణం, పంచగవ్య ప్రాసన అనంతరం స్వామివారికి మాంగాళ్యధారణ తలంబ్రాలతో కల్యాణం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, మహాన్యాసపూర్వక, రుద్రాభిషేకం, సహస్రనామార్చన నిర్వహించారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి వెంకట్‌రెడ్డి

దేవరకొండ, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సీపీఐ ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 20వ తేదీన ఖమ్మం జిల్లాలో నిర్వహించే ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. పార్టీ వందేళ్ల ఉత్సవాలు కాన్పూరులో గతేడాది డిసెంబరు 26వ తేదీన ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించినట్లు వివరించారు. ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులు మరింతగా బలపడాలని కోరారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, పల్లా దేవేందర్‌రెడ్డి, మైనొద్దిన్, తూం బుచ్చిరెడ్డి, వెంకటరమణ, సుదర్శన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకటయ్య, జయరాములు, అంజనేయులు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీ ఛాన్సలర్‌గా సుబ్బారావు



సుబ్బారావును అభినందిస్తున్న లావు రత్తయ్య

భూదాన్‌పోచంపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): విజ్ఞాన్ యూనివర్సిటీ దేశ్‌ముఖి నూతన ఛాన్సలర్‌గా డాక్టర్ పావులూరి సుబ్బారావు నియమితుల య్యారు. ఆయన చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య నుంచి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ డాక్టర్ పావులూరి సుబ్బారావు ప్రస్తుతం హైదరాబాద్‌లోని అనంత్ బయోటెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్‌గా, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పేస్ అకాడమీ అధ్యక్షుడిగా, ఉత్తరప్రదేశ్ ఎకనామికల్ కౌన్సిల్ సభ్యుడు లాంటి కీలక హోదాల్లో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విజ్ఞాన్స్ వర్సిటీ అడ్వైజర్ మాలకొండయ్య, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ దిరిశాల విజయరాము ఉన్నారు.

నేడు వందేమాతరం గీతాలాపన

సూర్యాపేటఅర్బన్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): నేడు జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్‌సెంటర్‌లో సాముహిక వందేమాతరం గీతాలాపన నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ కన్వీనర్‌లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డులోని బీఎన్‌రెడ్డి విగ్రహం నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు టెక్నాలజీలో పట్టు సాధించాలి

తిరుమలగిరి రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు టెక్నాలజీలో పట్టు సాధించాలని ఎంఈవో శాంతయ్య అన్నారు. ఐఐటీ మద్రాసు యూనివర్సిటీ నుంచి 2025 సెషన్‌లో ఏఐ, డేటా సైన్స్ కోర్సును ఆన్‌లైన్ ద్వారా చదివిన తొండ గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాష్పాల మల్లీశ్వరి, బేతు శ్రావ్య, ఎల్లంల పావని, శైలజ, మనోజ్ఞ, ఉషాకిరణ్, కొండ ప్రణీత్‌కుమార్, రాజేష్‌లు ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను గురువారం పాఠశాలలో అందజేసి మాట్లాడారు.

సాగర్ ఆయకట్టులో రైతుకు కష్టం



అమరవరంల నేలవాలిన వరి పైరును చూపుతున్న రైతు

హుజూర్‌నగర్: తుపాను ప్రభావంతో సాగర్ ఆయకట్టు ప్రాంతంలో పంట లకు తీవ్ర నష్టం వాటి ల్లింది. ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పరిధిలోనే వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. రైతులు 1.10లక్షల ఎకరాల్లో సాగు చేయగా 30శాతం పంటలు దెబ్బతి న్నాయి. భారీ వర్షాలకు హుజూర్‌నగర్ ప్రాంతంలోని అమరవరం, అంజ లీపురం, శ్రీనివాసపురం, లింగ గిరి, లక్కవరం ప్రాంతాల్లో కుదేలయ్యారు. రైతుల పంట పొలాల్లోకి మోకాళ్ల లోతు నీరు రావడంతో పైరు వెన్నువిరిగి నేలవాలింది. ఇదిలా ఉండగా, ఒక్క హుజూర్‌నగర్ ప్రాంతలోనే 8వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. ఎకరానికి కనీసం రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. వర్షాలతో దెబ్బతిన్న పంటలను సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అధికారులు పూర్తిగా సర్వే చేసి పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

వర్షాలతో తీవ్రంగా నష్టపోయాం



భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయాం. 25 ఎకరాలు సాగుచేస్తే 14 ఎకరాల మేర నష్టం జరిగింది. పంటంతా నేలవాలింది.ఎకరానికి దిగుబడి 20 బస్తాలు కూడా వస్తుందో.. రాదో తెలియని పరిస్థితి ఏర్పడింది. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

● గుర్రం వెంకటరెడ్డి, రైతు, హుజూర్‌నగర్

ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖానా



తాటిపాములో నిర్మాణం పూర్తైన పల్లె దవాఖానా

తిరుమలగిరి రూరల్: మండలంలోని తాటిపాముల గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి 2021 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ భవనం నిర్మాణం 2023లో పూర్తైనా ప్రారంభించలేదు. దీంతోగ్రామ పంచాయతీ కార్యాలయంలోనే వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో కనీస సౌకర్యాలు లేనందున గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాటిపాముల గ్రామానికి చెందిన దయాయాదవ్ తెలిపారు. పల్లె దవాఖానా భవనాన్ని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇటీవలే బదిలీపై వచ్చా

మూడు నెలల క్రితమే బదిలీపై ఇక్కడికి వచ్చా. అప్పటి నుంచి అధికారులకు తెలియజేస్తున్నా. త్వరలో దవాఖానాను ప్రారంభించి వైద్య సేవలు అందిస్తాం.

● సంజీవన్, వైద్యుడు, పల్లె దవాఖానా, తాటిపాముల

కాంట్రాక్టర్ సమాచారం ఇవ్వలేదు

పల్లెదవాఖానా భనవ నిర్మాణం పూర్తి కాగానే కాంట్రాక్టరు మాకు సమాచారం లేదు. దీంతో ఆలస్యమైంది. రెండు రోజుల ముందే ఫర్నీచర్‌ను నూతన భవనంలోని మార్చాం. దారి సరిగా లేనందున వైద్య సేవలు గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే అందిస్తున్నాం. త్వరలో పల్లెదవాఖానాను ప్రారంభిస్తాం.

● డాక్టర్ వందన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తిరుమలగిరి.

ప్రమాదకరంగా మూల మలుపులు



దొనబండతండా శివారులో ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు

మఠంపల్లి: మండల కేంద్రం నుంచి మట్టపల్లి, హుజూర్‌నగర్, జాన్‌పహాడ్ వెళ్లే రహదారుల్లో పలు మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. కొత్తదొనబండతండా శివారులో మూలమలుపు ఎస్ ఆకారంలో ఉండి అత్యంత ప్రమాదకరంగా ఉంది. రహదారుల వెంబడి పాతబావులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహుని క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో పాటు, సిమెంట్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున భారీ వాహనాలు అత్యధికంగా రాకపోకలు సాగిస్తుంటాయి. కొన్ని మూలమలుపు వద్ద సూచిక బోర్డులు కూడా లేనందున వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఉన్నతాధికారులు సమస్యను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని మఠంపల్లికి చెందిన ఈశ్వర్‌నాయక్, మంచ్యాతండాకు చెందిన మాలోతు నాగనాయక్ కోరారు.



మండలంలో హెచ్చరిక బోర్డు లేని ఓ మూలమలుపు

రామాలయంలో కోటి దీపోత్సవం

హుజూర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీవేణుగోపాల-శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం రాత్రి కోటి దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, రంగభట్రాచార్యులుపాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

తిరుమలగిరి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ హరిప్రసాద్ అన్నారు. గురువారం తిరుమలగిరి మునిసిపల్ కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్, మోడల్ స్కూల్, కస్తూర్బా, ఎంపీపీఎస్‌లో మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఎంఈవో శాంతయ్య ఉన్నారు.

● మోతె: మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిచాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని నామవరంలోని జడ్పీ పాఠశాల, మోతెలోని కస్తూర్బా బాలికల పాఠశాల, రాఘవాపురం, భీక్యాతండ ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు.

● చిలుకూరు: విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని తహసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు ఉన్నత పాఠశాల, చిలుకూరు పీఎంశ్రీ పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వేర్వేరుగా పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గురవయ్య, హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయానికి సింహ వాహనం అందజేత

అర్వపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి మండలంలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన కొప్పు నర్సయ్య రూ.2లక్షల విలువైన సింహ వాహనాన్ని దేవాలయ ఛైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు రాంబాబు, పవన్ పాల్గొన్నారు.

ఎంపీడీవోగా సుమంత్‌రెడ్డి



హుజూర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): హుజూర్‌నగర్ ఎంపీడీవోగా దేవిరెడ్డి సుమంత్‌రెడ్డి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడెంకు చెందిన సుమంత్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు.

తహసీల్దార్‌గా శ్రీనివాసరావు



హుజూర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): హుజూర్‌నగర్ తహసీల్దార్‌గా చల్లా శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో ల్యాండ్ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న శ్రీనివాసరావును తహసీల్దార్‌గా నియమించారు.

పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తాం

మేళ్లచెర్వు, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యార్థులందరికీ పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని మండల వైద్యాధికారి సీతామహాలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ఆరెంజ్ పాఠశాల విద్యార్థులు కామెర్ల లక్షణాలతో బాధపడుతుండగా స్కూల్ ఆవరణలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. 150 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టు, 100మంది విద్యార్థుల నుంచి రక్తనమునాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపామని ఆమె తెలిపారు. రు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, వినోద, విజయకుమార్, పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి

తిరుమలగిరి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. 42శాతం రిజర్వేషన్ సాధనకై గురువారం తిరుమలగిరి మునిసిపల్ కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నోటికి నల్ల రిబ్బన్లు ధరించి మౌనదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కొమ్మినేని సతీష్, కొత్తగట్టు మల్లయ్య చేను శ్రీనివాస్, రాముగౌడ్ పాల్గొన్నారు.

● సూర్యాపేట టౌన్: జనాభాలో 60శాతం ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లుకల్పించాలని మునిసిపల్ మాజీ ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రైతుబజార్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలను మూతికి కట్టుకుని మౌనదీక్ష చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చల్లమల్ల నర్సింహ, పెద్దిరెడ్డిరాజా, డాక్టర్ రామూర్తియాదవ్, వై.వెంకటేశ్వర్లు, తప్పెట్ల శ్రీరాములు పాల్గొన్నారు.

పంట నష్టం వివరాలు సేకరించాలి

హుజూర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలు, తుపానుతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాసు కోరారు. రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం సీపీఎం, సీపీఐ, రెతు సంఘాల ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లోని ఏడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బ్రహ్మం, హుస్సేన్,, పాల్గొన్నారు.

అన్ని మతాలను గౌరవించాలి

మఠంపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అన్ని మతాలను గౌరవించాలని హుజూర్‌నగర్ సీఐ జి.చరమందరాజు అన్నారు. గురువారం మఠంపల్లి మండల కేంద్రంలో ముస్లింల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వమత సమ్మేళన సేవా సంఘం కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండలలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు, చర్చిలు, మసీదులు ఉండటం సర్వమత సమ్మేళనానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మంజూనాయక్, కిషోర్‌రెడ్డి, ఎస్‌ఐ బాబు పాల్గొన్నార

డ్రగ్స్, గంజాయికి బానిసలు కావొద్దు

చివ్వెంల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): డగ్స్, గంజాయికి యువత బానిసలు కావొద్దని సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్ సూచించారు. డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై గురు వారం చివ్వెంల మండల కేంద్రంలో కళాజాత నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



గరిడేపల్లిలో తహసీల్దార్ కవితకు వినతిపత్రం అందిస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

గరిడేపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కల్లు గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని గీత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి కొండ కోటయ్య కోరారు. ఈ మేరకు గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బండ కవితకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. తాటిచెట్లపై నుంచి పడి మృతిచెందిన, అంగవైకల్యం పొందిన గీత కార్మికులకు రాష్ట్ర వ్యాప్తంగా చెల్లించాల్సి రూ.13కోట్ల ఎక్స్‌గ్రేషియాను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలకూరి బాబు, నాయకులు జనగాం సాంబయ్య, సోమగాని రామన్న, మోహన్‌రంగా, వినోద్ పాల్గొన్నారు.

రూ.132కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

●నేరేడుచర్ల: గీత వృత్తిలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతిచెందిన గీత కార్మికుల కుటుంబాలకు రాష్ట ప్రభుత్వం చెల్లించాల్సిన రూ 132 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట గీత పరివారల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బాబు, సోమగాని రామన్న, కొండ రాము, మారయ్య, బత్తిని శ్రీనివాస్, కొమర్రాజు వెంకట్, బండి శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూర్(ఎస్) నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నెమ్మికల్‌లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, పాత సూర్యాపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పోతు భాస్కర్, తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి, పాండు, శిగ శ్రీనివాస్, రాంచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో హసీం, వెంకన్న పాల్గొన్నారు.



పాత సూర్యాపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వేణారెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి

అయ్యప్ప మాలధారుడిని మందలించారని ధర్నా



సూర్యాపేటలోని ఏవీఎం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు

సూర్యాపేటఅర్బన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప మాలతో పాఠశాలకు వచ్చిన ఓ విద్యార్థిని ప్రధానోపాధ్యాయురాలు మందలించారని మాలధారులు సూర్యాపేటలో నిరసన వ్యక్తంచేశారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సూర్యాపేటలోని ఆనంద్ విద్యామందిరం(ఏవీఎం)లో తొమ్మిదో తరగతి చదువుతున్న రత్నావత్ మహేష్ ఈ నెల ఒకటో తేదీన అయ్యప్ప మాల ధరించి పాఠశాలకు వచ్చాడు. నాలుగో తేదీన మాలధారణతో హాజరైన తనను ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మందలించారని, మాలధారణతో పాఠశాలకు ఎందుకు వచ్చావని ప్రశ్నించారని మాలధారులకు సమాచారం అందించాడు. దీంతో అయ్యప్ప మాలధారులు, బజరంగ్‌దళ్ స్టూడెంట్ యూనియన్ సభ్యులు గురువారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాలధారులు మాట్లాడుతూ చేతులకు కంకణాలు కటుకుని వచ్చిన విద్యార్థులను పాఠశాలలో వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయపై విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మాలధారులకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు. ఈ ఘటనపై ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమాను వివరణ కోరగా, తాను ఎవరినీ కించపరచలేదన్నారు. పాఠశాలలో 80శాతం హిందు మతస్థులే ఉన్నారు. విద్యార్థి మహేష్ ప్రవర్తన సరిగా లేకపోవటంతో ఇదే విషయాన్ని పలుమార్లు తల్లిదండ్రుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లామన్నారు. ఇదే విద్యార్థి కారణంగా ఇతర విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదే పాఠశాలలో మహేష్‌తో పాటు మరో ముగ్గురు విద్యార్థులు మాల ధరించి వస్తున్నారని, ఎవరినీ ఏమీ అనలేదన్నారు.

ఇసుకే.. బంగారం

(5వ పేజీ తరువాయి)

చేస్తున్నారు. సూర్యాపేట మండలం టేకుమట్ల, ఎండ్లపెల్లి, కాసరబాదు, కేటీఅన్నారం, ఆత్మకూర్(ఎస్), నూతనకల్ మండలాల్లోని కొన్ని గ్రామాల్లో ఇసుక డంపులు ఏర్పాటుచేశారు. సూర్యాపేటలో కొంతమందికి కొద్దిపాటి ఇసుక అవసరం వస్తే కూడా టెంకల్లో, బస్తాల్లో అధికధరలకు విక్రయిస్తున్నారు. అంతేకాక ఇసుక దొరకక అనేక గృహాలు, అపార్ట్‌మెంట్‌ల నిర్మాణాలు నిలిచాయి. ప్రతీ పనికి సిమెంట్, ఇసుక, ఐరన్ తప్పనిసరి కావడంతో కొంతమంది స్లాబ్‌లకు సెంట్రింగ్ బిగించి కూడా ఇసుక దొరక్క స్లాబ్‌లు పోయడంలేదు.

'ఓజేటీ'ని సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): ఒకేషనల్ కోర్సు విద్యార్థులు ఓజేటీ(ఆన్ జాబు ట్రైనింగ్) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు గురువారం స్థానిక రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు తీసుకు వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, ప్రసాద్, వీరునాయక్, కేఎల్‌ఎన్ రావు, గణేష్, పాల్గొన్నారు.

దేవాలయంలో సహస్ర దీపాలంకరణ



దీపాలంకరణలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా గురువారం పట్టణంలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రాతఃకాల పూజలు, అభిషేకాలు, గణపతిపూజ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి గీతాలు ఆలపించారు. ఈ పూజలకు మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పశ్య శ్రీనివాసరెడ్డి, గుండా రమేష్, తండు సైదారత్నం పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి

మద్దిరాల, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన 75 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను తమకు పంపిణీ చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. గురువారం మద్దిరాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. లబ్ధిఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేయనందున తలుపులు, కిటికీలు అనవాళ్లు కోల్పోతున్నాయని, ఇళ్ల పరిసరాల్లో పిచ్చిమొక్కలు మొలిచి అధ్వానంగా మారాయన్నారు. తక్షణమే తమకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ అయేషాపర్వీనాకు వినతిపత్రం అందజేశారు.



జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

సూర్యాపేట అర్బన్: హైదరాబాద్‌లో జనవరిలో జరిగే ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.

దాతల సేవలు మరువలేనివి

మఠంపలి: మట్టపల్లి క్షేత్రంలోని రెడ్డి అన్నదాన సత్రం అభివృద్ధికి దాతల మరువలేనివని సత్రం కమిటీ అధ్యక్షుడు సాముల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. నేరేడుచర్ల గ్రామానికి చెందిన రావిరెడ్డి హరికరణ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దీపికారెడ్డిలు రెడ్డి సత్రానికి గోదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట టౌన్: క్రీస్తు సంఘం సువార్తకుల ఫెలోషిప్ కమిటీని గురువారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వంగాల జోనాథన్ రత్నప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా డానియల్, అమరవరపు అబ్రహం, మీసాల ప్రభుదాస్, గౌరవ సలహాదారులుగా ప్రేమ్‌దాస్, ఐజాక్‌రాం, అలెక్స్ తదిరులను ఎన్నుకున్నారు

ధాన్యం కాంటాలు ప్రారంభం

నూతనకల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ 17శాత వచ్చిన రైతుల ధాన్యం కాంటాలు ప్రారంభించదానికి టోకెన్లు అందించినట్లు ఏఈవో బుషి గంపల జానయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతం పరిశీలించి రైతులకు టోకెన్లు అందజేసి మాట్లాడారు. ఆయన వెంట జ్యోతి, శైలజ, రేణుక తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు సంచులు పంపిణీ

అనంతగిరి: మండలంలో బొజ్జగూడెం తండా గ్రామ రేషన్ దుకాణంలో రేషన్ సంచుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు, కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజీవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యంతో పాటు జనపనార చేతి సంచులు పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు.

'ఉపాధి' పనులపై ప్రజావేదిక నేడు

మోతె: మండలంలోని 2024-25 సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల సమక్షంలో ప్రజావేదికను శుక్రవారం నిర్వహిస్తామని ఎంపీడీవో ఆంజనేయులు గురువారం తెలిపారు. రికార్డుల్లో నమోదు చేసిన పనులను ప్రజావేదికలో చదివి వినిపిస్తారన్నారు.

ఏఐవైఎఫ్ కమిటీ ఎన్నిక

చిలుకూరు: అఖిల భారత యువజన సమాఖ్య చిలుకూరు గ్రామ కమిటీని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలెబోయిన మహేష్, ప్రధాన కార్యదర్శిగా కస్తూరి నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగుల్‌మీరా, ఉపాధ్యక్షులుగా రాంబాబు, రంజిత్, పుల్లయ్యను ఎన్నుకున్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

హుజూర్‌నగర్: ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. గురువారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.సూర్యాపేటలో ఈ నెల 17, 18 తేదీల్లో సీఐటీయూ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

అర్వపల్లి: పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేశ్వర్లు కోరారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించి మాట్లాడారు.

9న బీసీ రిజర్వేషన్ సాధన సదస్సు

సూర్యాపేట అర్బన్: జిల్లా కేంద్రంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించే బీసీ రిజర్వేషన్ సాధన సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాబోయిన కిరణ్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో సదస్సు వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్, గోపి పాల్గొన్నారు.

ముత్తయ్యకు ఘన నివాళి

ఆత్మకూర్(ఎస్): శతాధిక వృద్ధుడు సీపీఎం కార్యకర్త తలారి ముత్తయ్య మృతదేహనికి గురువారం గట్టికల్ గ్రామంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దండా వెంకటరెడ్డి, గండు రమేష్, గుండు లింగయ్య, రాచకొండ సైదులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

మఠంపల్లి: ఖమ్మంలో డిసెంబరు 26న నిర్వహించే సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి అమరవరపు పున్నయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ అఖిల భారత స్థాయి శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కంటూ కోటయ్య, కొటిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

నేరేడుచర్ల: మండలంలోని దాచారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 26,500 విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్లు బట్టు మధు, చల్లా ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

మునగాల: తుపానుతో పంటలు నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు ఆదుకోవాలని సీపీఐ నాయకులు గన్న చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నేల వారిన వరి పైర్లను పరిశీలించి మాట్లాడారు.

విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

కోదాడ:: ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయ కుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట మాడుతోందని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రవి అన్నారు. గురువారం కోదాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రూ.8,200 కోట్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలి

నూతనకల్: మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సునీత కోరారు. గురువారం మండలంలోని కొత్తతండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

కోదాడలో 16న రాజకీయ శిక్షణ తరగతులు

సూర్యాపేటటౌన్: కోదాడలో ఈనెల 16వ తేదీన జరిగే ప్రగతిశీల మహిళా సంఘం రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రేణుక, సంతోషిమాతపాల్గొన్నారు.

సామిల్, టింబర్ డిపో పట్టణ అధ్యక్షుడిగా సైదాచారి

సూర్యాపేటటౌన్: సూర్యాపేట పట్టణ సామిల్, టింబర్ డిపో అధ్యక్షుడిగా పర్వతం సైదాచారిని ఎన్నుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో పర్వతం సైదాచారిని సంఘం జిల్లా అధ్యక్షుడు తౌడోజు సలేంద్రాచారి సన్మానించారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా కల్లూరి మురళి, కోశాధికారిగా బహురోజు ఉపేంద్రాచారిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ంగొళ్ళపల్లి అనిల్, కిరణ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్లమల్లు నర్సింహాచారి, కటకం ఉప్పలయ్య, తౌడోజు ఉపేంద్రాచారి, నాగాచారి, వెంకటాచారి, ఉపేంద్రాచారి, రవీంద్రాచారి పాల్గొన్నారు.